
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట




గురువారం 8 ఫిబ్రవరి 2024


## అక్షర ది ప్లానెట్ స్కూల్లో...

# ఆరేళ్ళ చిన్నారిపై... అత్యాచారం



తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా హైవే అండర్ పాస్ బ్రిడ్జి ప్రక్కన 2023-24 విద్యా సంవత్సరంలో ప్రారంభమైన అక్షర ది ప్లానెట్ స్కూల్ (పాత నలంద ఇంటర్, డిగ్రీ, పీజీ కాలేజ్) లో దారుణమైన ఘటన చోటు చేసుకుంది. అభం శుభం ఎరుగని యూకేజీ చదువుకుంటున్న ఆరేళ్ళ పసి పాపపై అదే స్కూల్లో కామాంధుడైన ఉపాధ్యాయుడు గోకులాకర్ (35) డిసెంబర్ 13న స్కూలు ఆవరణలో అడుకుంటున్న పాపను బాత్రూంలోకి తీసుకెళ్ళి దారుణంగా అత్యాచారం చేశాడు. తీవ్ర రక్తస్రావమై పాప స్పృహ తప్పి పడిపోవడంతో ఏదో దెబ్బతాకి పడిపోయిందని నమ్మించే ప్రయత్నం చేశారు. మండలం లోని ఓ గ్రామానికి చెందిన పాప తల్లి అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తర్వాత మెడికల్ రిపోర్ట్ లో అత్యాచారం చేసినట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం క్రింద గత నెల 15న అరెస్టు చేశారు.



వివరాలు 2లో


- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన.
- పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ డిమాండ్.
- స్వతంత్ర భారతంలో పట్టపగలు ఘటన
- పిల్లల్ని స్కూలుకు పంపాలంటేనే భయపడుతున్న పేరెంట్స్
- ఎక్కడ 'షీటీమ్స్'
- ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి
- పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి
- ప్రత్యేక కమిటీ వేసి, విచారణ వేగవంతం చేయాలి

## విఐపి పాస్‌ల పేరిట...

# అక్రమార్జన..!

### అధికారుల కను సైగల్లోనే విఐపిల పాసులు




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అధికారుల కను సైగల్లో నే వి ఐ పి ల పాసులు జారీ చేస్తూ అక్రమార్జనకు పాల్పడిన సంఘటన జిల్లా పరిధిలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే ఈ నెల 4 న ప్రెస్ పేరు మీద జారీ అయిన 850 నంబర్ గల వి ఐ పి పాస్ ఎవరి పేరు మీద జారీ చేశారని బుధవారం రోజున అలయ అధికారి బాలాజీ నీ వివరణ కోరడానికి తన కార్యాలయంకు విలేకరులు వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో చరవానిలో ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పడం విడ్డూరం. ఏ ఈ ఓ గంగ శ్రీనివాస్ జారీ చేశారు. నేను ఒక 20 నిమిషాలే లేను ఆ లోపల ఏమి జరిగిందో నాకేమీ తెలియదు అంటూ దాటవేయడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి .


వివరాలు 2లో


## పచ్చదనంతో...

# పరిశుభ్రంగా ఉండాలి

ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా అవతరించాలి

పారిశుధ్య వారోత్సవాలలో అందరూ భాగస్వాములు కావాలి

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి






వివరాలు 2లో




# ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లెల్లో పారిశుధ్యంపై

ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.


వివరాలు 3లో


## రాళ్ళకత్వ గ్రామంలో...

# ఆర్టీసీ బస్సు ప్రమాదం

### ప్రయాణికులకు గాయాలు



ప్రయాణికులను పరామర్శించిన పటాన్చెరు డి ఎస్ పి పురుషోత్తం రెడ్డి, సీఐ వేణు కుమార్


వివరాలు 4లో


# చెరకు రైతులకు అండగా ప్రభుత్వం

- చెరకు రైతుల బకాయిలు చెల్లించాలి
- ట్రైడెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి
- కచ్చితంగా ఫ్యాక్టరీ నడపాలి.

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




వివరాలు 8లో

## అక్షర ది ప్లానెట్ స్కూల్లో...

# ఆరేళ్ళ చిన్నారిపై... అత్యాచారం

మొదటిపేజీ తరువాయి...

అయితే తాజాగా విషయం ఆనోటా ఈనోటా బయటపడింది. వివరాలు ఏమాత్రం బయటకు పొక్కకుండా యాజమాన్యం ప్రధాన పత్రికలు మొదలు కొని విద్యాశాఖ, పోలీసులను సైతం 'మేనేజ్' చేశారనే బాహాటంగానే చెబుతున్నారు. అయితే సీబీఎస్ఈ సిలబస్, అని చెప్పుకుంటున్న పాఠశాలలో సీసీ కెమెరాలు లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. అత్యాచారం ఘటన జరిగిన వెంటనే సీసీ కెమెరాలు తొలగించారనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. అక్షర ది ప్లానెట్ స్కూల్ కి రాష్ట్రంలో నాలుగు బ్రాంచీలు ఉన్నట్టు సమాచారం.

### అక్షర ది ప్లానెట్ స్కూల్ లో ని అన్ని బ్రాంచీలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి:–

సభ్య సమాజం తల దించుకునే అత్యంత దారుణమైన ఘటన జరిగినా అసలు విషయం బయటకు పొక్కకుండా అక్షర ది ప్లానెట్ స్కూల్ పాఠశాల యాజమాన్యం పక్కాగా అన్ని వ్యవస్థలను 'మేనేజ్' చేసిందంటే ఇలాంటి ఘటనలు ఇదివరకు ఎన్ని జరిగాయో, గోకులాకర్ తో పాటు అతనికి సహకరించింది ఎవరు? అత్యాచార ఘటన లో వారి పాత్ర ఎంత? మిగతా ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎన్నెన్ని ఆకృత్యాలు చేశారో? గోకులాకర్ లాంటి కీచకులు ఇంకెంత మంది ఉన్నారో? మిగతా అన్ని బ్రాంచీలపై పూర్తి స్థాయి విచారణ చేస్తే మరిన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### తల్లిదండ్రులూ తస్మాత్ జాగ్రత్త:

పిల్లలంటే తల్లిదండ్రులకు ప్రాణం. ముక్కు పచ్చలారని తమ పిల్లలకు పొరపాటున గోరు గీసుకుని చిన్న గాయమైనా తట్టుకోలేరు. అలాంటిది కోటి ఆశలతో తమ పిల్లలను తమ తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు ను ఊహించుకుని కాయ కష్టం చేసి కూడబెట్టి, అప్పులు తెచ్చిన వేలాది రూపాయలను చెల్లించి చదువిస్తే, అత్యాచారాలకు గురైందని తెలిస్తే ఆ తల్లిదండ్రుల గుండెలు గుబేలు మనవా? ఒక పాపపై అత్యాచారం చేస్తేనే దిక్కు లేనప్పుడు, ఎవరికైనా చెబుతుందేమోననే భయంతో హత్య చేస్తే దిక్కెవరు? కాబట్టి మీ పిల్లలను నిరంతరం పర్యవేక్షణ ఉండే మంచి స్కూల్లో చేర్పించండి. మీరూ ఓ కన్నేసి ఉంచండి.

అక్షర ది ప్లానెట్ స్కూల్ అన్ని బ్రాంచీలపై వరుస కథనాలు రేపటి నుండి...

## విఐపి పాస్‌ల పేరిట...

# అక్రమార్జన..!




మొదటిపేజీ తరువాయి...

ఏ ఈ ఓ అందుబాటులో లేని కారణంగా చరవాని లో వివరణ కోరగా నాకు తెలియదు ఈ ఓ కు తెలుసు నాకేమీ తెలియదు అంటూ దాటవేశారు. మరో సారి ఈ ఓ ను ఫోన్ లో ప్రశ్నించగా మాదృష్టికి వచ్చిన వెంటనే పోలీస్ లకు ఫిర్యాదు చేశామని చెప్పడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అధికారులు చేస్తున్న అక్రమాలకు అమాయకులు పోలిస్ కేసుల్లో బలవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.పవిత్రమైన దేవాలయంలో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలనే విమర్శలు వెలువడుతున్నాయి.ఉన్నతాధికారులు ఇప్పటికైన స్పందించి వాస్తవాలను బహిర్గతం చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

- అంబరాన్నంటిన శంభులింగేశ్వర స్వామి వార్షికోత్సవాలు.
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం... హాజరైన ప్రజాప్రతినిధులు





కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దెడ స్వయంభూ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన బుధవారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవోపేతంగా కన్నుల పండువగా జరిగింది.ఉదయం తొమ్మిది గంటలకు హనుమాన్ దేవాలయం నుండి గ్రామ పురవీధుల గుండా మంగళ వాయిద్యాలతో,డప్పు చప్పులతో,విద్యార్థుల నృత్యాలతో కళ్యాణ మండపం వరకు స్వామివారి ఎదురుకోలు కార్యక్రమం ఘనంగా సాగింది.వేదపండితుల వైదిక నిర్వహణలో శివపార్వతుల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ కర్తలుగా బండి కీర్తి మాధవరెడ్డి,కూర సునీత శ్రీనివాస్ దంపతులు నిర్వహించారు.అభిజిత్ లగ్న పుష్కరాంశ 11-51 నిమిషాలకు శుభ ముహూర్తాన భక్తజన సమూహం,మంగళ వాయిద్యాల నడుమ శివపార్వతుల పెళ్లి తంతు కమనీయంగా రమణీయంగా వైభవంగా జరిగింది.దేవతామూర్తులను భక్తులు కనులారా చూసి పరవశించిపోయారు.ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులకు స్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రాత్రి జరిగిన రథోత్సవంలో శివపార్వతుల విగ్రహాలను దుద్దెడ గ్రామ పురవీధులలో ఊరేగించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి,జిల్లా జడ్పీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ,మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాస్ యాదవ్,త్రీటౌన్ సీఐ విద్యాసాగర్,ఎంపీటీసీ గురజాడ బాలాజీ,తాజా మాజీ సర్పంచ్ అరెపల్లి మహదేవ్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు యాదవ్,ట్రస్ట్ సభ్యులు మంచాల శ్రీనివాస్,పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్,అనంతుల నరేందర్,వడ్లకొండ శ్రీనివాస్,నూనె కుమార్ యాదవ్,బూర్గుల వెంకటరమణ,గోనె శ్రీనివాస్,పెద్ది కుమారస్వామి,నర్ర దేశయ్ రెడ్డి,మంచాల చిన్న శ్రీనివాస్,పెద్ది నర్సయ్య,నర్ర రాఘవరెడ్డి,మంచాల కృష్ణమూర్తి,పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతో... పరిశుభ్రంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి...






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రామాలు పచ్చదనం పరిశుభ్రతతో విలసిల్లాలని, పారిశుద్ధ్యం బాగుంటే ప్రజలు బాగుంటారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ సందర్భంగా కలెక్టర్ కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామాన్ని సందర్శించారు. ఏర్పాటు చేసిన గ్రామ సభలో మాట్లాడారు. జిల్లా లో నేటి నుండి వారం రోజులపాటు పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, పారిశుద్ధ్యం అత్యంత ప్రధానమైనదన్నారు. పారిశుద్ధ్యం బాగుంటే ప్రజలు బాగుంటారని అన్నారు. ముఖ్యంగా గ్రామంలో ఎప్పటినుండో పరిష్కారం కానీ సమస్యలను గుర్తించి, పరిష్కరిస్తారని తెలిపారు.గ్రామం అంతా పరిశుభ్రంగా పచ్చదనంతో ఉండాలని నాటిన చెట్లను రక్షించు కోవాలన్నారు . వేసవిలో నీటి సమస్య లేకుండా, గ్రామం మొత్తం నీటి సరఫరా సజావుగా జరిగేలా, సమస్యలను గుర్తించి,లీకేజీలు కాకుండా మరమ్మత్తులు చేయించుకోవాలని తెలిపారు. ప్రతి నెల 1, 11, 21 తేదీలలో గ్రామం లోని నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. అందరి భాగ స్వామ్యంతో గ్రామంలో పారిశుధ్య నిర్వహణ బాగుపడుతుందన్నారు.గ్రామంలో వున్న ప్రభుత్వ భవనాలు,పరిసరాలు శుభ్రంగా ఉండాలని తెలిపారు.ప్లాస్టిక్ వినియోగం తో ఎన్నో నష్టాలు కలుగుతాయని.ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించాలని కోరారు.పేపర్,బట్ట బ్యాగులను వాడాలని సూచించారు.ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా అవతరించాలన్నారు.నేటి నుండి ఫిబ్రవరి15 వరకు రోజువారి షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్నపారిశుధ్య ప్రతేక డ్రైవ్ లో యువత,మహిళలు, గ్రామ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గ్రామసభలో పాల్గొన్న ప్రజలు గ్రామంలోని కొన్ని వీధులలో తాగు నీరు సరిగ్గా రావడం లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశించారు.అనంతరం కలెక్టర్ గ్రామంలో నడుచుకుంటూ తిరిగి పరిశీలించారు. ఒక వీదిలో రోడ్డు పక్కనే చెట్లతో గల పెద్ద బావి ప్రమాదకరంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ బావి పూడ్చుటకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, ఎంపీడీఓ,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి,ఎం పి పీ మనోజ్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి,ఎంపి ఓ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గిర్మాపూర్ టీఎస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ కొండాపూర్ మండలం గిర్మాపూర్ లోని బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఇట్టి రెసిడెన్షియల్ స్కూల్లో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు చదువుకుంటున్నారని, విద్యార్థుల చదువు విషయంలో ఏ విధమైన శ్రద్ధ తీసుకుంటున్నారన్న విషయాలను కలెక్టర్ ప్రిన్సిపల్ ను ఆరాతీశారు. లైబ్రరీ లోకి వెళ్లి పరిశీలించగా విద్యార్థులు చదువుకోవడం చూసి ఒక విద్యార్థితో చదివించి పరిశీలించారు. విద్యార్థులకు బాగా చదువుకోవాలని ఉద్బోధించారు. పాఠశాల ఆవరణను,గ్రౌండ్ ను పరిశీలించారు.కలెక్టర్ వెంట కొండాపూర్ ఎంపీపీ మనోజ్ రెడ్డి, డి ఎల్ పి ఓ సతీష్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మండల స్థాయి పోటీలు

## –డి అంజయ్య, మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు సదాశివపేట మండల వనరుల కేంద్రంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. పెయింటింగ్,కవిత్వం,పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించగా మొదటి,రెండు స్థానంలో వచ్చిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. పెయింటింగ్ లో మొదటి స్థానం సి.హెచ్.మానస–జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొబ్బిలిగాం, రెండవ స్థానం వి.శ్లోకా–జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దాపూర్, కవిత్వంలో మొదటి స్థానం నమిత–గవర్నమెంట్ న్యూ హై స్కూల్ సదాశివపేట, రెండవ స్థానం లావణ్య–జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్, పాటల పోటీలో మొదటి స్థానం జై.కేదార్నాథ్–గవర్నమెంట్ హైస్కూల్ సదాశివపేట, రెండవ స్థానం జ్యోతి–గవర్నమెంట్ న్యూ హై స్కూల్ సదాశివపేట, ఉపన్యాసం మొదటి స్థానం పూజిత–రవీంద్ర మోడల్ హై స్కూల్ సదాశివపేట, రెండవ స్థానం కాశీం ఫాతిమా–జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరూర్, మొదటి స్థానం వచ్చినవారికి ఈనెల తొమ్మిదవ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా సైన్స్ సెంటర్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.ఓ రుద్రప్ప,సిఆర్పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన




బెజ్జంకి సూర్యన్యూస్: సైబర్ నేరం జరిగిన వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు బాధితులు కాల్ చేసి పిర్యాదు చేయాలని.24 గంటల్లోపు నమోదైన సైబర్ నేరాలపై పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి న్యాయం చేయవచ్చునని ఎస్ఐ నరేందర్ రెడ్డి సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణం వద్ద ఎస్ఐ నరేందర్ రెడ్డి అధ్వర్యంలో ప్రజలు సైబర్ నేరాలకు గురవ్వకుండా తీసుకునే జాగ్రత్తలు,సైబర్ నేరాలకు గురైనవారు డయల్ 1930 పిర్యాదు చేసే విధానంపై ఏఎస్ఐ శంకర్ రావు అవగాహన కల్పించారు.హెడ్ కానిస్టెబుల్ కనుకయ్య,పోలీసులు సంతోష్ రెడ్డి,శ్రీనివాస్,రవి, కుమార్,బాల్ రాజ్,అంజయ్య,ప్రజలు హజరయ్యారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లెల్లో పారిశుధ్యం పై ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వ వారి స్థానంలో ప్రత్యేక అధికారాలు నిర్మించింది. ప్రభుత్వం నేటి నుంచి 14 తేదీ వరకు 8 రోజులు పాటు, నిర్వహించే పల్లె ల్లో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహణలో భాగంగా బుధవారం టేక్మాల్ మండలం కేంద్రం లో అందోల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి డిపిఓ సాయిబాబా, తూప్రాన్ మండలం ,యావపూర్ గ్రామంలో గజ్వేల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి , జిల్లా పరిషత్ సీఈవో శైలేష్ , కుల్చారం మండల కేంద్రం లో నర్సాపూర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ శ్రీనివాస్ , మెదక్ మండలం మంబోజిపల్లి గ్రామంలో మెదక్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి , ఏ డి ,మైనింగ్ – జియాలజీ అధికారి జయరాజ్ లుపాల్గొన్నారు. గ్రామాల్లో ప్రతి రోజు రహదారులు శుభ్రం చేయాలి, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలి, మురికి కాలువలో నీరు నిలవకుండా శుభ్రం చేయడం, చెత్తను పిచ్చి మొక్కలను తొలగించడం, పబ్లిక్ ప్రదేశాలు , స్కూల్, అంగన్వాడి హెల్త్ సెంటర్స్ ,మార్కెట్ ప్రాంతాలు బస్సెల్టర్స్ శుభ్రంగా ఉంచాలి. పాడుబడ్డ పాత భవనాలు గుర్తించాలి, నీరు నిలవకుండా చూడాలని , నిలిచిన చోట వాటర్ బాల్స్ , ,దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వాలు వదలాలి , ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయాలి , తాగునీటి పైపులు లీకేజీ ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు , ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు

# ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలో ఖంజమాల్ పూర్ గ్రామంలో బుధవారం నాడు నమ్మదగిన సమచారం మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి,పోలీసు సిబ్బంది పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఏడుగురు పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి వారి వద్ద నగదు 11,700/– రూపాయల నగదును సీజ్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఖంజమాల్ పూర్ గ్రామంలోని ఒగ్గు రవి హోటల్ మరియు పాత ఇంటి ముందు బుధవారం పేకాట ఆడుతున్నారని మాకు సమాచారం రావడంతో సిబ్బంది గౌస్, సంగారెడ్డి,రవి,వచ్చు సింగ్ తో కలిసి దాడులు చేయగా అక్కడ పేకాట ఆడుతున్న ఎల్గోయి శ్రీనివాస్,నల్తోళ్ల హనుమ రెడ్డి,కప్పటి ప్రశాంత్ రెడ్డి,బొల్లి మహేందర్ రెడ్డి, అబ్దుల్ రహీం,చీల అంజిరెడ్డి, ఇంటికెనుక సల్మాన్ ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని,కోర్టులో ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలిపారు, అలాగే ఎవరైనా పేకాట ఆడితే ఎంతటి వారైనా కేసు నమోదుచేసి,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ,పేకాట ఆడటం వల్ల సంసారాలు నాశనం అవుతాయి,అప్పుల పాలు అవుతారు,అది ఒక వ్యసనం లాగా మారుతుంది కావున దాని జోలికి వెళ్ళొదని తెలిపారు.

# నంది కంది గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

## – పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి విచ్చేశారు. ఈ సమావేశంలో ముందుగా గ్రామంలోని సమస్యల గురించి చర్చించడం అయినది గ్రామ ప్రజలను అడిగి వారి యొక్క సమస్యల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గారు మాట్లాడుతూ నివారణకు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిసారించాలని మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలని బ్లాకు డ్రైనేజీలను గుర్తించి వాటి సమస్య పరిష్కరించాలని గ్రామంలోని తాగునీటి ట్యాంకులను ప్రతి నెల మూడుసార్లు శుభ్రపరచలని తడిచేత్త పొడిచేత్తను వేరు వేరుగా ఇవ్వాలని గ్రామప్రజలకు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంజయ్య ఎంపీడీఓ గీత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై కేంద్ర సచివాలయ అధికారుల సమీక్షా



బెజ్జంకి, సూర్యన్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై కేంద్ర సచివాలయంలోని అయా శాఖల అధికారులు మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో బుధవారం సమీక్షా నిర్వహించారు.ఉపాధి హమీ,కిసాన్ సమ్మాన్ నిధి,అయుస్మాన్ భారత్,పోషక అభియాన్,ఫసల్ భీమా యోజన,అక్షర అభియాన్,రైతు బంధు,రైతు భీమా,మిషన్ భగీరథ,కల్యాణ లక్ష్మి,వంటి పలు పథకాల అమలు తీరును ప్రొజెక్టర్ ద్వార కేంద్ర సచివాలయ అధికారులు సమీర్ కుమార్ ముండా,అశోక్ కుమార్,రాహుల్ కుమార్ సింహా,మేరీ నీలిమా మింజ్,సునితా కుంబరే,ప్రతిభ టోప్పోకు మండలంలోని అయా శాఖల అధికారులు వివరించారు.అనంతరం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం,కస్తూరిభా గాంధీ విద్యాలయం,నర్సరీని క్షేత్ర స్థాయిలో కేంద్ర సచివాలయ అధికారులు సందర్శించి పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల,ఎంపీడీఓ దమ్మని రాము,ఎమ్మార్వో ఎర్రోల్ల శ్యామ్,ఎంపీఓ విష్ణు వర్ధన్,ఏఓ సంతోష్,అయా శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్ర సమీపంలోని గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో బుధవారం పరీక్ష సామాగ్రిని ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గాయత్రి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి

–ప్రత్యేక అధికారి లక్ష్మయ్య



ఝరాసంగం,మేజర్ న్యూస్: గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని ఝరాసంగం మండల ఎంపీఈవో,వనంపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి లక్ష్మయ్య కోరారు. బుధవారం వనంపల్లి గ్రామంలోని వివిధ వార్డుల్లో గ్రామ కార్యదర్శి గీతాంజలి,గ్రామ ప్రజలతో కలిసి పర్యటించారు. ఆయా వార్డుల్లో ప్రజలు వివరించిన సమస్యలను తెలుసుకొని



పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, అదనపు విద్యుత్ స్తంభాలు, నీటి ట్యాంకుల శుభ్రత తదితర సమస్యలను ప్రజలు సమావేశం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని ఉన్న నిధులతో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ప్రత్యేక అధికారి లక్ష్మయ్య మాట్లాడుతూ వివరించారు. గ్రామంలో అంతర్గతంగా సీసీ రోడ్లు చూడముచ్చటగా ఉన్నాయని,నిధులు మంజూరు జరిగినట్లయితే పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు నిర్మించడానికి వీలు కలుగుతుందన్నారు. గ్రామ కార్యదర్శి గీతాంజలి మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీలో రూ.7000 లు మాత్రమే నిల్వ ఉన్నాయని వివరించారు. నిర్దేశించిన ప్రకారం ప్రజల సమస్యలను అందరి సహకారంతో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. నరసింహులు, ఇస్మాయిల్, మొగులయ్య,యేసయ్య, సంగన్న, నవీన్,గాలప్ప, నబి సాబ్, రాజు,అంగన్వాడీ టీచర్ శాంతమ్మ, ఆశ కార్యకర్త విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 71 మెరిట్ స్కాలర్‌షిప్‌లు

రామచంద్రాపురం మేజర్ న్యూస్ మా సంస్థలోని 71 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు 2023–24 సంవత్సరానికి మలబార్ గోల్డ్ ఛారిటబుల్ ట్రస్ట్ మెరిట్ స్కాలర్‌షిప్‌ల అవార్డుకు ఎంపికయ్యారని ప్రకటించడం నా సంతోషం మరియు విశేషం. మొత్తం మొత్తం సుమారు రూ. 6 లక్షల వరకు ఉంటుంది. మొత్తం నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ అవుతుంది. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ట్రస్ట్ వారి ఉదారత మరియు మద్దతు కోసం నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# రాళ్ళకత్వ గ్రామంలో ఆర్టీసీ బస్సు ప్రమాదం

## ప్రయాణికులకు గాయాలు

ప్రయాణికులను పరామర్శించిన పటాన్చెరు డి ఎస్ పి పురుషోత్తం రెడ్డి, సీఐ వేణు కుమార్



జిన్నారం మేజర్ న్యూస్:పటాన్ చెరు నుండి నర్సాపూర్ వెళ్ళే ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు బుధవారం రాళ్ళకత్వ గ్రామంలో ప్రమాదానికి గురవ్వడం జరిగింది.బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న పటాన్ చెరు డి ఎస్ పి పురుషోత్తం రెడ్డి,జిన్నారం సిఐ వేణు కుమార్, ప్రమాదా స్థలాన్ని పరిశీలించి, పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన ప్రయాణికులను పరామర్శించారు.ప్రయాణికుల ఫిర్యాదు మేరకు ఈ ప్రమాదానికి కారణమైన టి ఎస్ ఆర్ టి సి బస్సు నెంబర్ ఒఖ29జి –1652 గల బస్సు ని నడుపుతున్న బస్సు డ్రైవర్ ఎరుకల బుచ్చయ్య బ/సీ యాదయ్య పై ప్రమాదం ఎలా జరిగిందో దానికి కారణం ఏమిటో కేసును నమోదు చేసి దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకుంటామని సీఐ వేణు కుమార్ తెలిపారు.

# రాళ్ళకత్వ గ్రామంలో ఆర్టీసీ బస్సుకు ప్రమాదం

ప్రయాణికులకు పరామర్శించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్,ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:పటాన్ చెరు నుండి నర్సాపూర్ వెళ్ళే ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు రాళ్ళకత్వ గ్రామంలో యాక్సిడెంట్ కు గురవ్వడం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన ప్రయాణికులను పరామర్శించి వారిని అధైర్యపడోద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, , జిన్నారం మండల్ అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.

# మునిపల్లిలో శానిటేషన్ పండ్లను పరిశీలించిన గ్రామ స్పెషల్ ఆఫీసర్



మునిపల్లి : స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా బుధవారం నాడు ఎస్సీ కార్పొరేషన్ ఈడి, మండల స్పెషల్ ఆఫీసర్ రామచారి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సభలలో గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట నాయకులు సుధాకర్ రెడ్డి, నరేందర్ గౌడ్, నరేష్త దితరులు ఉన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయస్థాయికి ఎంపికైన అంతోని విద్యా సంస్థ విద్యార్థి

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : కరీంనగర్లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ లో తేదీ 3- 2 -24 నుండి 5 -- 24 వరకు జరిగిన పోటీల్లో సెయింట్ ఆంథోనీ విద్యాసంస్థ విద్యార్థి ఈ, చరణ్ తేజ్ గౌడ్, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బీహార్ లో జరిగే వెయిట్ లిఫ్టింగ్ లో జాతీయ స్థాయికి ఎంపిక జరిగింది. మా పాఠశాల విద్యార్థి జాతీయస్థాయికి ఎంపికైనందుకు విద్యాసంస్థ తరపున విద్యార్థికి డైరెక్టర్ ఈ సలోమోన్ రెడ్డి, ప్రిన్సిపల్ కర్ణాకర్ రెడ్డి అకాడమిక్ డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అరుణ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం. చరణ్ తేజ్ గౌడ్ కు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.





# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్

పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. బుధవారం గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు.. భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. మండల పరిధిలోని అయా గ్రామాలలో కూడా బిజెపి నాయకులు గావ్ చలో అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. అనిల్ . మంగలి కృష్ణ.. రాజుపటేల్ సుదాకర్ బాబు విజయ్ సుభాష్ బుగదాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ క్యారమ్స్

## పోటీలకు మండల పంచాయతీ అధికారి సతీష్ ఎంపిక



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి నాగరాజ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలలో భాగంగా గత జులై నెలలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన, జిల్లా స్థాయి క్యారమ్స్ పోటీలలో మనోహరాబాద్ మండల పంచాయతీ అధికారి ఎన్. సతీష్ మంచి ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలచినందుకుగాను, ఆగస్టు 2023 నెలలో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరిగిందని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి నాగరాజ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా రాణించి, మూడో స్థానంలో నిలిచి, జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు పాటలీపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్, పాట్నా, బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్యారమ్స్ పోటీల్లో పాల్గొనబోతున్నారని అన్నారు. వివిధ జిల్లాల నుండి మొత్తం 14 మంది క్రీడాకారులు మన రాష్ట్రం తరఫున ప్రాతినిథ్యం వహిస్తున్నారు. మెదక్ జిల్లా నుండి మొట్టమొదటిసారిగా వివిధ క్రీడాంశాలలో ఐదుగురు క్రీడాకారులు జాతీయస్థాయిలో పాల్గొనడం విశేషం. ప్రోత్సహించిన గౌరవ జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ స్థాయికి ఎంపికైన మండలం పంచాయతీ అధికారి ఎన్ సతీష్ ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా అభినందించారని నాగరాజు తెలిపారు.

## బిజెపి బిఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వరుస చేరికలు



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: బి జె పి బి ఆర్ ఎస్ పార్టీ ల విధివిధానాలు మోస పూరితమైనవని. కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు బడుగు బలహీనర్గాలకు ఆశా జ్యోతి లాంటిదని దుబ్బాక పట్టణనికి చెందిన బిజెపి పార్టీ అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు కీసర శ్రీను పలువురు నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకిచేరడంజరిగిందన్నారుతెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారి రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. బిజేపి, బిఆర్ఎస్ మోసపూరిత పార్టీలని తెలియజేశారు. ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీనవర్గాలప్రజలకు,రైతులకు,నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

# రాళ్ళకత్వ గ్రామంలో ఆర్టీసీ బస్సుకు ప్రమాదం

## ప్రయాణికులకు గాయాలు


### పరామర్శించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి : కాట శ్రీనివాస్ గౌడ్





రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్ చెరు నుండి నర్సాపూర్ వెళ్ళే ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు రాళ్ళకత్వ గ్రామంలో యాక్సిడెంట్ కు గురవ్వడం జరిగింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన ప్రయాణికులను పరామర్శించి వారిని అధైర్యపడోద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి , జిన్నారం మండల్ అధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.

# ప్రారంభమైన ప్రత్యేక పారిశుధ్య పనులు..



బెజ్జంకి,సూర్యన్యూస్: బెజ్జంకి మండలంలోని అయా గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు ప్రారంభమైనట్టు ఎంపీఓ,ప్రత్యేకాధికారి విష్ణు వర్ధన్ బుధవారం తెలిపారు. మండల ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా శ్రద్ధ వహించి తడి పొడి చెత్తను పంచాయతీ చెత్త సేకరణకు అందించాలని ఎంపీఓ తెలిపారు. ప్రజలు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని సూచించారు. అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

## బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను మాట్లాడినందున బాల్కన్ సుమన్ పై తీవ్రంగా మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు వెంటనే బాల్కన్ సుమన్ బెషరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీనాయకులతోకార్యకర్తలతో తీవ్రపరిణామాలుఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాస్టర్ శ్రీకాంత్, దుబ్బాక ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్తారిగల్ల మల్లేశం, టీజేఎస్ జిల్లా యువజన అధ్యక్షులు కీసర స్వామి, కాంగ్రెస్ నాయకులు నక్క బాల వెంకన్న,వడిచర్ల వెంకటేశం, కర్ణంపల్లి రమేష్ గౌడ్ దుబ్బాక మున్సిపాలిటీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్,దత్తం స్వామి, అనంతల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దర్శన్ కార్యక్రమం



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 4,7వ బ్లాక్ లో స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైసోర్ వెంకటేశ్వర్లు,శానిటేషన్ సిబ్బందితో కలిసి బస్తీలో ఉన్న సమస్యలు తెలుసుకోవడానికి బస్తి దర్శన్ లో భాగంగా పర్యటించడం జరిగింది. మొన్ననే నూతన పైప్ లైన్ వేసి డ్రైనేజీ సమస్య తొలగించారు అలాగే సీసీ రోడ్లు వేయిస్తే మా బస్తి లో ఇంకా ఏమి సమస్యలు ఉండవు అని బస్తి వాసులు కోరగా,సీసీ రోడ్ వెయ్యడానికి నిధులు మంజూరు చేయించం అని త్వరలోనే సీసీ రోడ్ పనులు ప్రారంభం కానున్నాయి అని కార్పొరేటర్ తెలుపడం జరిగింది. వారితో అలీ బాబా,హబీబ్,అబ్దుల్ గఫార్,ఎర్ర మల్లి,మల్లికార్జున్,ఖాజా,మహేష్,మోహన్ తదితరులు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రభుదాస్



నాచారం, మేజర్‌న్యూస్ : అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రభుదాస్. మీర్‌పేట్-హెచ్‌బీ కాలనీ డివిజన్ మంగాపురం కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ బుధవారం నాడు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు మీర్‌పేట్- హెచ్‌బీ కాలనీ డివిజన్ మంగాపురం కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులలో నాణ్యత లేకుంటే సహించేదిలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, కనకయ్య, సురేష్‌బాబు, సాయికుమార్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటేషన్లు ఏకపక్షంగా రద్దు చేయడాన్ని వ్యతిరేకించిన,వైద్య ఆరోగ్యశాఖ ట్రేడ్ యూనియన్స్ క్యాడర్ అసోసియేషన్స్, ఉద్యోగస్తులు

PH&MEU, TS, 3194, INTUC

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్యశాఖ లో మధ్యంతరంగా వర్క్ ఆర్డర్లను,డిప్యూటేషన్లు ఏకపక్షంగా రద్దు చేయడాన్ని వైద్య ఆరోగ్యశాఖ లోని అన్ని ట్రేడ్ యూనియన్లు క్యాడర్ అసోసియేషన్ లు, ఉద్యోగస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. 317 జీవో ద్వారా ఉద్యోగస్తులందరూ వివిధ జిల్లాలకు అలాట్ కావడం మూలంగా, గత ఆరు సంవత్సరాల నుండి సాధారణ బదిలీలు లేకపోవడంతో,వర్క్ ఆర్డర్లు పొంది తమకు అనుకూలమైన ప్లేసులలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, స్పౌస్ గ్రౌండ్లలో ఉన్న వారిని కూడా అవకాశం ఇవ్వకుండా, ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో.. ఒక్కరోజు కూడా సమయం ఇవ్వకుండా ఉండటాన్ని తప్పుబట్టారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని పై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అకాడమిక్ ఇయర్ పూర్తి అయ్యేవరకు సమయం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా సాధారణ బదిలీలను చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా అభివృాఎద్ధి కార్యక్రమాలకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు వెలువెత్తుతున్నాయని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజీవ్ గృాఎహకల్ప కు చెందిన సుధాకర్, నవాబి, దామోదర్, రవి, శ్రీను, పద్మ, రమేష్, లక్ష్మణ్, వరలక్ష్మి, గణేష్ వారి మిత్ర బృాఎందం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కొలన్ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృాఎహకల్పకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం అయిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలో ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో కార్పొరేటర్ సామల హేమ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులకు అందరికీ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్నది ఎండాకాలం సందర్భంగా కరెంట్ కోతలు లేకుండా అలాగే ట్రాన్స్ఫార్మర్ మరమత్తులు చేయాలని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట నూతన కరెంట్‌పోల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఎప్పటినుండి అమలు అవుతుంది అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికే అని వినికిడితో ప్రజలు ఆందోళనకు గురై కార్పొరేటర్ కార్యాలయానికి వచ్చి వెళ్తున్నట్లు తెలిపారు. త్వరగా అధికారులు వివరాలు వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ మహేష్, ఏఈ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాలాజీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రూ. 100 కోట్ల భాగస్వామి చెల్లింపులను చేరుకున్న ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ గ్రోమో

- తెలంగాణలో రూ. 3.7 కోట్ల పార్టనర్ ఎర్నింగ్స్ అందజేసింది
- తమ 5వ సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా గ్రోమో భారతదేశం అంతటా తమ భాగస్వాములకు అదనంగా రూ.100 కోట్లను పంపిణీ చేస్తుంది.
- రాష్ట్రంలో 14,800 మంది సంపాదన భాగస్వాములతో తెలంగాణలో 1.03 లక్షల మంది భాగస్వాములు ఉన్నారు
- అత్యాధునిక సాంకేతికత, అంతర్నిర్మిత అల్గారిథమ్లు ప్రజలకు ఉత్తమమైన ఆర్థిక ఉత్పత్తులను సిఫార్సు చేయడంలో సహాయపడతాయి


హైదరాబాద్, మేజర్ న్యూస్: ఫైనాన్షియల్ ఉత్పత్తుల పంపిణీని సులభతరం చేసే ఫిన్టెక్ ప్లాట్ఫారమ్ అయిన గ్రోమో, 5 సంవత్సరాల మైలురాయిని పూర్తి చేస్తున్న సందర్భంగా భారతదేశంలోని తన విలువైన భాగస్వాములకు రూ. 100 కోట్ల చెల్లింపులను చేసినట్టు ప్రకటించింది. తెలంగాణలో, కంపెనీ తన 14800 గ్రోమో భాగస్వాములకు రూ. 3.75 కోట్లకు పైగా చెల్లింపులను చేసింది. తెలంగాణలో, 1.03 లక్షల మంది భాగస్వాములు గ్రోమో లో చేరారు. గత 5 సంవత్సరాలలో క్రెడిట్ కార్డ్ కోసం 43%, సేవింగ్స్ ఖాతా కోసం 39% మరియు పర్సనల్ లోన్ కోసం 13%తో తెలంగాణలో డిమాండ్ ఎక్కువగా ఉంది. భారతదేశం అంతటా మా భాగస్వాములకు రూ. 100 కోట్లు కంటే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించేలా చేయడం పట్ల మేము చాలా గర్వపడుతున్నాము. గత సంవత్సరంలో తెలంగాణలోని కీలక రంగాలలో 4 రెట్లు వృాఎద్ధిని గమనించాము, 14800 మంది సంపాదన భాగస్వాములను చేరుకున్నాము అని గ్రోమో సహ వ్యవస్థాపకుడు దర్పన్ ఖురానా అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించ్ డం ద్వారా, మేము తెలంగాణ అంతటా విజయవంతంగా మా పరిధిని విస్తరించాము. తెలంగాణలో మా విస్తరణ వ్యూహంలో కీలక అంశంగా, రాబోయే సంవత్సరంలో మా వర్క్‌ఫోర్స్‌ను పెంచాలని మరియు మొత్తం వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరిచే వినూత్న ఉత్పత్తులను పరిచయం చేయాలని మేము కోరుకుంటున్నాము, అని గ్రోమో సీఈఓ సహ వ్యవస్థాపకుడు అంకిత్ ఖండేల్వాల్ తెలిపారు. పునీత్ భాటియా, హెడ్-ఏజెన్సీ, జనరల్ ఇన్సూరెన్స్ మాట్లాడుతూ , గ్రోమో తో అనుబంధం కలిగి ఉండటం ద్వారా దేశంలోని ప్రతి మూలకు మేము సౌకర్యవంతంగా చేరుకోగలుగుతున్నాము అని అన్నారు.

# 'ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి'-ఆళ్ళరామకృష్ణ



దక్కన్ హెరాల్డ్ ఎడిట్ విజుచేతన్‌ను ఢిల్లీలో ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ళరామకృష్ణకలిసారు. ఢిల్లీలో కులగణన ధర్నాలోనూ,బీజేపేతర పార్టీలు పాలించే రాష్ట్రలకు కేంద్రప్రభుత్వం నిధులు అందజేయాలని చేస్తున్న ధర్నాలో ఆయనపాల్గొన్నారు విలువలతో కూడిన వాస్తవాలను ,రాజకీయాలను పత్రికలు ప్రజలకు అందించాలని కోరారు. ప్రజాసామ్యపు సంప్రదాయాలను విలువలను పత్రికలు వ్యాప్తిచేయాలని కోరారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. **-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# నేడు చైతన్యరథం నాటిక ప్రదర్శన



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : రాధా ఆర్ట్స్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవం నేడు ఫిబ్రవరి 8న సాయంత్రం 6గం.లకు నెహ్రూనగర్ మల్లాపూర్‌లో నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర చలన చిత్రటీవీనాటక అభివృద్ధిరంగ సంస్థ సౌజన్యంతో ఈ కార్యక్రమంనిర్వహిస్తున్నారు. ప్రముఖ నటీమణి,చలాకీతార,సహజనటి,నట చంద్రకళ బిరుదు గ్రహీత జి.మనుప్రియ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మాడుగుల కృష్ణమోహన్ రచించిన చైతన్యరథం నాటికను ప్రదర్శిస్తున్నారు.

# 'కంజీర' సాయికృష్ణ



డా.సాయికృష్ణరంగ ఎంఎ టీపీటీ పీహెచ్‌డీ చేసారు. ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జోగిపేట స్వస్థలం. సంగీమంటే సాయికృష్ణకు ప్రాణం. తెలంగాణ వాయిద్యం కంజీరపై ప్రావీణ్యంసాధించారు. తబలా ,డోలక్‌లోనూ ప్రవేశం ఉంది. 10యేళ్ళుగా టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆగఖాన్ అకాడమీలో సంగీతం నేర్పుతున్నారు. కంజీరతో మంచి కీర్తిసాధిస్తున్నారు. - ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి మరియు కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, కనకయ్య, సురేష్ బాబు, సాయి కుమార్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల సేవలు అభినందనీయం

▸▸ 5 సంవత్సరాల సర్పంచ్ అవకాశం సువర్ణ అధ్యాయం ▸▸ మాజీ మంత్రి, శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి
▸▸ సర్పంచ్‌ల సేవలను అభినందించిన జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి











కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07):ఐదు సంవత్సరాల సర్పంచ్‌ల పదవికాలం సువర్ణ అధ్యామని, పదవికే విరమణ కాని ప్రజా సేవకు కాదని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు సబితాఇంద్రా రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో వెంకట్రాములు అధ్యక్షతన ఐదేళ్ళ పదివికాలం పూర్తి చేసకున్న కందుకూరు మండల సర్పంచ్ సర్పంచ్‌ల వీడ్కోలు సభకు ముఖ్యఅతిథులుగా హజరై ఘనంగా సన్మానించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక పల్లెప్రగతితో ప్రగతి ఫలాలు పల్లెకు చేరాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ గ్రామాలుగా ప్రకటిస్తే 20 గ్రామాలు తెలంగాణ నుండి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్దడం వెనుక సర్పంచ్ శ్రమ వెలకట్ట లేనిదని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకం ప్రవేశ పెట్టిన సర్పంచ్‌లు చాలెంజ్ తీసుకుని సకాలంలో పూర్తి చేయడం అభినందించ దగ్గ విషయమన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రాణాల సైతం లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలను రక్షించారని అభినందించారు. కేసీఆర్ అందించిన సహకారంతో గతంలో ఎన్ని లేని విధంగా గ్రామ నర్సరీలు, డంపింగ్ యార్డులు, పల్లెప్రకృతి వనాలు, ట్రాలీలు, ట్యాంకర్లు, వైకుంఠదామాలు, క్రీడా ప్రాంగణాలు వంటి సౌకర్యాలను కల్పించారని తెలిపారు. భవిష్యత్ తరాలకు పర్యావరణం రక్షించడానికి హరిత విప్లవానికి నాంది పలికారని పేర్కొన్నారు. సకల సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాల భవిషత్‌కు బాటలు వేశారని, గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం దిశగా తీర్చిదిద్దారని కితాబిచ్చారు. ఐదేళ్ళ పదవికాలం ద్విగిజయంగా పూర్తి చేసుకున్న సర్పంచ్‌లు, ఉసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామాల ప్రథమ పౌరులుగా మీ సేవలు అమోఘం అని మీసేవలకు గుర్తింపుగా రిజర్వేషన్లు, అన్ని అవకాశాలు కలిసి వచ్చి తిరిగి ప్రజా క్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

★సర్పంచ్‌లు మాట్లాడుతూ... ప్రజాసేవకు ప్రజలు కల్పించి సదాకాశం గుర్తింపు సంతృప్తిని ఇచిందని అన్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి, జడ్పీ చైర్పన్ అనితారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, అధికారుల సహకారం, గ్రామ ప్రజలు, పారిశుధ్యకార్మికుల భాగస్వామ్యంతో గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్ళామని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్‌లు కాకి ఇందిరమ్మ, డిల్లీ సరళమ్మ, పల్లె వసంత,ఆర్.విజయ, బ్రాహ్మణపల్లి జ్యోతి, గౌరిగె కళమ్మ, అనిత, ఆదర్ల గీతేశ్వరి, పొలమోని శ్రీలత, పొలమోని బాలమణి, సదాలక్ష్మి, శమంతకమణి, యాచారం సుగుణమ్మ, వాసవిరేఖ, గోవర్ధన్, ప్రభాకర్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రామ కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, సుమన్ నాయక్,సాయిలు, మహేష్, శ్రీనివాస్ చారీ,సోమ్లా నాయక్, బాలకృష్ణ, పరంజ్యోతి,ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రాములు, ఇందిరదేవేందర్,రాజమ్మ, ఎల్మటి లక్ష్మి దేవేందం రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దరామయ్య,నాయకులు కాకి దశరథ, జయేందర్, దామోదర్ గౌడ్, మేఘనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, పాండు గౌడ్, గౌరిగె రాజు, సదానంద్ గౌడ్, బర్కం వెంకటేష్, కార్తిక్, దీక్షిత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

▸▸ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రావుల జంగయ్య ▸▸ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్ ▸▸ చీదేడ్‌లో ఇంటింటికి కరపత్రంతో ప్రచారం



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 07) : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు రావుల జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని చీదేడ్ గ్రామంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ , వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు.12 గంటల పని విధానంతో కార్మికులను వెట్టి చాకిరి చేయించాలని కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెట్టి దేశ భవిష్యత్తుని ప్రశ్నార్ధకంగా మార్చి దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకయ్య, సీఐటీయు నాయకులు జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలకపల్లి రవి, నాయకులు సువర్ణ, బాలమణి, శ్యామలమ్మ, రామకృష్ణ, సత్యనారాయణ, యాదయ్య,తుషారాణి, నాగిళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ గురువారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి07):పహాడీ షరీఫ్ నూతన సీఐ గురువారెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ. మంగళవారం 18 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ స్థానిక నాయకులు గుండు నర్సింగ్,కే శ్రీకాంత్ తదితరులు కలిసి సిఐ గురువారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సిఐని కోరారు.

## చిరంజీవిని సన్మానించిన తూళ్ల వీవేందర్‌గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 7): ప్రముఖ సినీ నటులు, మా నాన్న దేవేందర్ గౌడ్ సన్నిహితులు అయిన మెగాస్టార్ చిరంజీవిని వారి నివాసంలో కలిసి కేంద్ర ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో రెండవది ఐన పద్మ విభూషణ్ ప్రకటించిన నేపథ్యంలో తూళ్ల వినయేందర్‌గౌడ్ దంపతులు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్ దంపతులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. మా నాన్న దేవేందర్ గౌడ్‌తో తనకు వున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఆయన మాతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడరని ఎంతో సంతోషం కలిగిందని అన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారిణి



ఆమనగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7 )యాసంగి పంటల పరిశీలన లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని.విఠాయిపల్లి గ్రామంలో వరి, జొన్న, వేరుశనగ మొదలగు పంటలను ఆమనగల్లు వ్యవసాయ అధికారిని అరుణకుమారి పరిశీలించారు. ఇందులో భాగంగా నాట్లు వేస్తున్న రైతులతో మాట్లాడి వరి పంటలో కొసలు తుంచి నాటడం వల్ల కాండంతొలచు పురుగు గుడ్లు పెట్టడం నివారించవచ్చని రైతులకు సూచించనైనది తద్వారా కాండంతొలచు పురుగు ఆశించడం నుండి వరి పంటను కాపాడుకోవచ్చని రైతులకుసూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మీనాక్షి, రైతులు నారమని పార్వతమ్మ, జంగమ్మ, పూరటిటి లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7 ) ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరువుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. డిటిడిఈఓగా ఎం. శిరీష, ఏటిడిఓగా ప్రీతి, ప్రధానోపాధ్యాయులుగా శివాని వ్యవహరించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శిక్షణ విమానం కూలిన చోట

## అభిమన్యురాయ్ స్మారక స్థూపం ఏర్పాటు



తూప్రాన్, మేజర్ న్యూస్ : గత ఏడాది డిసెంబర్ 4వ తేదీన తూప్రాన్ సమీపంలోని టాటా కాఫీ కంపెనీ సమీపంలోని గుట్టల్లో కూలిపోయిన దుండిగల్ ఎయిర్ ఫోర్స్ శిక్షణ విమానం కూలిపోయిన దుర్ఘటనలో సజీవ దహన మైన ఇద్దరు పైలట్లలో ఒకరైన ఇన్స్ ట్రక్టర్ ఉత్తరాఖండ్ లోని డెహరాడూన్ కు చెందిన 30యేళ్ల అభిమన్యు రాయ్ స్మారక స్థూపాన్ని సంఘటన స్థలంలో బుదవారం జన్మ దినం రోజున అతని తల్లి చంద్రలేఖ రాయ్ ఏర్పాటు చేశారు. శిక్షణ విమానం కూలిపోయి ఆత్మ బలిదానం జరిగిన ప్రదేశంలో అభిమన్యురాయ్ తల్లి పూల మాల వేసి అగరవత్తులను వెలిగించి నివాళులు అర్పించారు.అనంతరం సంఘటన స్థలానికి కొద్ది దూరంలో ప్రభుత్వ భూమిలో నిర్మించిన కొడుకు స్మారక స్థూపాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చంద్రలేఖ రాయ్ మాట్లాడుతూ శిక్షణ విమానం కూలి తన ఒక్కగానొక్క కొడుకు ప్రాణాలు పోయినప్పటికీ దేశంకోసం ప్రాణ త్యాగం చేయడం గర్వంగా ఉందన్నారు.సజీవ దహనమైన చోట తన కొడుకు స్మారక స్తూపం ఏర్పాటు కావడం,అతని పుట్టిన రోజున స్థూపాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని చెప్పారు .ఇపుడు తన మనసు కుదుటపడి ఆత్మ శాంతించిందని, ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ప్రతి యేటా నాకొడుకు జన్మదినాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడికి వచ్చి నిర్వహిస్తానని,నా కొడుకు పేరుతో ఈ స్మృతి వనాన్ని గొప్పగా తీర్చిదిద్దుతామని చెప్పారు. స్మారక స్థూపం ఏర్పాటుకు ఇక్కడి అధికారులు చాలా సహకరించారని, దానికి కొంత ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రమాదంలో తన కొడుకుతో సహా మృతి చెందిన క్యాడెట్ వాంతేంగ్ కుటుంబ సభ్యులను అతని స్వస్థలమైన వియత్నాం కు వెళ్లి పరామర్శించనున్నట్లు చిత్ర లేఖ పేర్కొన్నారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు

## నిర్వహించిన ఎస్సై వెంకట్ రెడ్డి



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో బుధవారం నాడు ఎస్సై వెంకట్ రెడ్డి అధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేస్తూ , డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను నిర్వహించి సరైన పత్రాలు లేని వారికి,మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులకు చాలన్ల ను విధించారు.

# మృతిని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన

## రజక సంఘాల చైర్మన్ బస్వరాజ్ శంకర్



కోహెడ సూర్య మేజర్ న్యూస్ :హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన వేల్పుల్ల కొమురెల్లి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి బస్వరాజు శంకర్ రెండు రైస్ బ్యాగులు పంపించగా తీగలకుంటపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోతి ఉదయభాస్కర్,గౌరవ అధ్యక్షులు ఇట్టిరెడ్డి రజనీకాంత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు షరీఫ్,ఇట్టిరెడ్డి మహేందర్ రెడ్డి,ఇట్టిరెడ్డి రాజిరెడ్డి,గుడిపల్లి ప్రశాంత్,వట్టిపల్లి కనక రెడ్డి,పర్లపల్లి రజినీకాంత్ తదిరులు పాల్గొన్నారు

# చెరకు రైతులకు అండగా ప్రభుత్వం

- చెరకు రైతుల బకాయిలు చెల్లించాలి
- ట్రైడెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి
- కచ్చితంగా ఫ్యాక్టరీ నడపాలి.

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజన్ న్యూస్ ప్రతినిధి ; జహీరాబాద్ ట్రైడెంట్ చక్కర ఫ్యాక్టరీ చెరుకు రైతులకు చెల్లించాల్సిన బకాయలు, ఫ్యాక్టరీ ఉద్యోగుల వేతనాలను ఈనెలాఖరు లోగా ఖచ్చితంగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఆదేశించారు.బుధవారం



కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తో కలిసి ట్రైడెంట్ చక్కర కంపెనీ యాజమాన్యం, నిజాం షుగర్స్ రివైవల్ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, రైతు ప్రతినిధులు, కంపెనీ ఉద్యోగ సంఘ ప్రతినిధులు, ఆర్డిఓ, చక్కెర శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరకు రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లినా ఉపేక్షించబోమని హెచ్చరించారు.రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కంపెనీని వేలం వేయడానికి ప్రకటించినప్పటికీ కంపెనీ యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయలు, ఉద్యోగుల వేతనబకాయలు చెల్లించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫ్యాక్టరీని కచ్చితంగా నడపాలని, చెరకు రైతుల బకాయిలు, కంపెనీ ఉద్యోగుల వేతనాలు చెల్లించాలని స్పష్టం చేశారు.జాప్యం చేస్తూ ఇష్టారీతిగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని, చీటింగ్ కేసులు నమోదు చేయడంతో పాటు మిగతా ఆస్తులన్నింటినీ జప్తు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. చెరుకు రైతులు అధైర్యపడవద్దని, రైతులకు అండగా ప్రభుత్వం అన్ని విధాల అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ రూపేష్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు,నిజాం షుగర్స్ రివైవల్ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, ట్రైడెంట్ చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం డాక్టర్ రామ్ నాద్, డిఆర్ఓ నగేష్, జహీరాబాద్ ఆర్డిఓ వెంకా రెడ్డి, డీఎస్పీ, చక్కెర శాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్,చెరకు రైతుల ప్రతినిధులు, కంపెనీ కార్మిక సంఘ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు అలరించనున్న

## సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలు




పటాన్ చెరు మేజన్ న్యూస్ ; గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లో ప్రతియేటా నిర్వహించే మూడు రోజుల సాంకేతిక, సాంస్కృ తిక (టెక్నో, కల్చరల్ ఫెస్ట్) పండుగ ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు అలరించనున్నది. ఈ విషయాన్ని స్టూడెంట్ లెఫ్ట్ ప్రతినిధులు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.విద్యార్థులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ కార్యక్రమంలో విభిన్నమైన సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాల మేలు కలయికగా సాగుతుందని, వేలాది మంది విద్యార్థులను ఈ ఫెస్ట్ ఆకర్షించడమే గాక వారిలోని ప్రతిభ, నైపుణ్యం, సాంస్కృతిక వినోదాన్ని ప్రదర్శించే వేదికగా ఉపకరిస్తుందన్నారు.ప్రమాణ-2024 ప్రచారంలో భాగంగా విద్యార్థులు ఫ్లాష్ మోబ్లను నిర్వహించడంతో పాటు పలు కళాశాలలకు ఈ సమాచారాన్ని చేరవేసినట్టు వారు వివరించారు. ఇప్పటికే పలు సాంకేతిక కార్యక్రమాలు, వర్క్షాప్ నిర్వహించామని, పాల్గొన్న విద్యార్థులందరికీ ధ్రువీకరణ పత్రాలను అందజేశామన్నారు. అపోలో ఆస్పత్రుల సామాజిక సేవ (సీఎస్ఆర్) ఉపాధ్యక్షురాలు ఉపాసన కామినేని కొణిదెల ముఖ్య అతిథిగా, విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గద్దం వంశీకృష్ణ, ప్రారంభ వేడుకలలో ఆత్మీయ అతిథిగా పాల్గొని, ప్రమాణ-2024ను లాంఛనంగా ఆరంభిస్తారని తెలిపారు. ఎన్టీటీ డేటా బిజినెస్ సొల్యూషన్స్ ప్రాంతీయ అధినేత సంజీవ్ దేశ్ పాండే రెండో రోజు కార్యక్రమంలో పాల్గొని, ఈ ఫెస్ట్ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ చాటిన వారికి ప్రశంసా పత్రాలను అందజేస్తారన్నారు.తొలి రోజు నిర్వహించే త్రీవరీ బ్యాండ్కు కొనసాగింపుగా రెండో రోజు రామ్ మిర్యాల, సాహితీ చాగంటి తమ పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించనున్నట్టు తెలియజేశారు. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, సంప్రదాయ నృత్యాలు, ర్యాంప్ వాక్, కార్నివాల్, ఆటో ఎక్స్పో, విద్యార్థులతో స్కిట్లు, పలు ప్రదర్శనలతో పాటు మనదేశంలోనే పేరొందిన డీజే ప్రాజెక్టు 91, మధ్య స్కాట్లాండ్కు చెందిన ప్రపంచ ప్రసిద్ధ డీజే నినా సూర్టే వంటివి ఈ మూడు రోజుల ఫెస్ట్లో ఆహూతుల జోష్ను పెంచనున్నట్టు వారు వివరించారు.గీతం విద్యార్థులతో పాటు జంట నగరాల చుట్టుపక్కల నుంచి, ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా ఈ ఫెస్ట్లో పాల్గొనడానికి ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్నారని, దాదాపు ఇరవైవేల మంది పాల్గొననున్నట్టు స్టూడెంట్ లెఫ్ట్ ప్రతినిధులు తెలియజేశారు.

# నేడు అయా పార్టీల ప్రతినిధుల సమావేశం

## : ఎమ్మార్వో ఎర్రోల్ల శ్యామ్

బెజ్జంకి,సూర్యన్యూస్: మానకొండూర్ నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన అయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు నేడు ఉదయం10 గంటలకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ సూచించినట్టు ఎమ్మార్వో ఎర్రోల్ల శ్యామ్ బుధవారం తెలిపారు.ఎన్నికల పరిశీలన అధికారుల పర్యటన దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హజరవ్వాలని ఎమ్మార్వో తెలిపారు.